# ఆశోపహతులు

—కొలనుపాక మురళీధరరావు

శేఖర్ 'లిట్ క్విజ్' సాల్వుచేస్తు ఆలోచిస్తున్నాడు. ప్రక్క గదిలో మా ఆనంద్ మరియు అతని ఫ్రెండ్ టేబిల్ టెన్నిస్ ఆడుతున్నట్టుంది. టక్... టక్. టకా. టక్ చప్పుడు వినపడుతూంది. వాళ్ళఆట చూద్దామని బయటకు వొచ్చాడు. బంతి ఇద్దరి బ్యాటు దెబ్బలుతింటూ ఆ వైపు ఈవైపు ఈవైపు టక్...టక్ కొట్టుకలాడుతుంది. "ఏంరా, శేఖర్ ఏమాలోచిస్తున్నావ్? అని అడిగాను. ఏంలేదన్నయ్యా ఈబంతిలాగనామనస్సు 'లిట్ క్విజ్' తో యిచ్చిన రెండు పదాలు 'యుగం/కళ' ల గురించి కొట్టుకలాడుతుంది" అన్నాడు ఆటవైపు చూస్తు 'ఇంతకీ ఎప్పుడైనా డబ్బువచ్చిందా?' అని అడిగాను. క్రితంసారి నాల్గు రూపాయిలొచ్చాయన్నాయ్" అంటూవచ్చాడు చందూ. "గుడ్, బాగానేఉంది మీకాలక్షేపం "నవ్వుతూఅన్నాను" అన్నాయ్, నాకో రూపాయి ఇవ్వవూ? "మెల్లగ అడిగాడు చందు" "కొంపతీసి నీవుకూడా 'లిట్ క్విజ్' కు పంపటంలేదుకదా" ఆశ్చర్యంగా అన్నాను. మావాడికి ఇంగ్లీషులో ఎప్పుడూ పది మార్కుల కన్నా ఎక్కువ రాలేదు. జవాబు చెప్పలేదు. చందూ. "ఏంరా దానికేనా" రెట్టించిఅడిగాను. "కాదన్నయ్యా" 'మరెందుకురా?' 'అనకచెబుతాను' తలవంచుకొనిఅన్నాడు, 'మీవదినను అడిగితీసుకో' అని చెప్పి పంపాను.

X X X

'ఏసుండోయ్., మీఇద్దరుతమ్ముళ్ళూ' 'ఎర్న్ వైల్ యులెర్న్' అన్న సూత్రం పాటిస్తున్నారండోయ్. అంది శ్రీమతి ఒకరోజు తెలుసులేవోయ్ నాకు, చెడు అలవాట్లకు లోబడకుండా ఏదో సద్వినియోగం చేస్తున్నందుకు సంతోషపడు. ఈరోజు చూశారా చందూ చాలసంతోషంగా ఉన్నాడు. ఏంటో విశేషం పదేపదే గుమ్మంవైపు ఎదురుచూస్తున్నాడు. అంది కాఫీకప్పు అందిస్తూ. వాడేదో ఫ్రెండ్ కొరకు ఎదురుచూస్తున్నాడేమో ఈమధ్య శ్రీమతిగారి కన్ను చందూపై పడిందేంటి? కాఫీసిప్ చేస్తూ చలోక్తి విసిరాను ఛాపంటండి మీ మాటలు కన్నుపడటమేంటి? ముఖం చిన్నబుచ్చుకుంది అయాంసారీ, నాకు తెల్గుమాటలు సరిగ్గా వాడటంరాదు ఇప్పుడు నేనేమన్నాని అంటూండగా అన్నాయ్, నాకు ఫస్టుప్రైజు వచ్చింది అంటు ఒకకార్డుముక్క నా చేతికిచ్చాడు. అదాసంగతి అప్పటినుండి పోస్టుమాన్ కొరకు ఎదురుచూస్తున్నాడా? అనుకుంటూ చేతిలోని కార్డుచూశాడు అది విజయవర్డ్స రాజమండ్రి నడిపే తెల్గు సాహిత్య లిట్ క్విజ్ లో ఫస్టుప్రైజ్ పదిహేనువేయిల రూపాయిలు పదిహేను మందికి పంచిగవచ్చే మొత్తాన్ని త్వరలో మీరు ఫస్టుప్రైజు విజేత కావున మీకు పంపగలమని వ్రాసిఉంది. ఏంరా చందూ ఏంటూ కథ అడిగాను మరేఅన్నాయ్ నేను మొన్న నీదగ్గరతీసుకున్న రూపాయి విజయవర్డ్స సాహిత్యపజిల్ పూర్తి చేసి పంపాను. అన్ని కరెక్టు అయిపోయాయి. నాకఫస్టుప్రైజు వస్తూందని సదరు కంపెనీవారు వ్రాశారు గర్వంగ చెప్పాడు. కంగ్రాట్స్ మొదటి చాన్సులోనే కొట్టావు గదరా మొదటి బహుమానం! అప్పటినుండి చందుమాటలు వింటు కూర్చున్న శేఖరు తన తమ్ముణ్ణి అభినందించాడు. కార్డునాచేతిలోనె ఉంది మళ్ళీ ఒకసారిచూసి నవ్వుకున్నాను. చందూ కార్డు నా చేతిలోనుండి తీసుకొని వాళ్ళ ఫ్రెండ్స్ కుచెప్పాలని తుర్రుమున్నాడు పట్టరాని సంతోషంతో.

వారం పది రోజులు గడిచాయి చందూ ప్రతిరోజు పోస్ట్ మన్ కొరకు ఎగురుచూస్తున్నాడు. నాకేదైనా ఎం. ఓ గాని రిజిష్టరు కవర్ వచ్చిందా ఆగుర్దాగా అడిగాడు పోస్ట్ మాన్ రాగానే 'మీకేంలేవు' అన్న

( 21వ పుట చూడుము)

జాతి జాగృతికి
జీవన సాఫల్యానికి
ఉజ్జీవన
(మానవాభ్యుదయ పరమైన)
మాసపత్రిక
చదవండి, చదివించండి
సంవత్సరచందా : రు 10 లు
విడిప్రతి ఒక రూపాయి
వివరములకు :
ఉజ్జీవన, 79 మొహిదీపట్నం
హైదరాబాదు-28

# ఆశోప హతులు

(4వ పుట నుండి)

సమాధానంలో నిరుత్సాహ పడేవాడు. ఈలా రెండు మూడు నెలలు గడిచాయి.

సంగ్రహం పేపరు చూసుకుంటూ కూర్చున్నాను ప్రక్కింటి సుబ్బయ్య గారు వచ్చి 'మూర్తిగారు మాకో సహాయం చేయాలి మీరొక సివిల్ నోటీసు ఇప్పించాలి' అంటూ కూర్చున్నాడు నాకేం అర్థంకాలేదు. అతని ధోరణి వింటూంటె కొత్తగ ఉంది అతడు రిటైర్డు పోస్టుమాస్టరు మరి పెన్షన్ డబ్బు రాళ్ళు తప్ప వేరే జీవనోపాధి లేదు. మాస్టారూ కాస్తా వివరంచెప్పండి అని అడిగాను మూర్తిగారు మీకు తెల్సుగా నాకు ఒకే ఒక కూతురు పెళ్ళి కెదిగినది ఉందని! దాని పెళ్ళికై ఎంత తాపత్రయ పడుతున్నానో ఆ భగవంతునికి తెలుసు. ఈ మధ్య వార పత్రికలలో వస్తూన్న లిటరరీ పజిల్స్‌కు పంపడం మొదలు పెట్టాను రెండు మూడు రూపాయలు వచ్చాయి! నా అదృష్ట కొద్ది మొన్నటి 'విజయ సర్వీస్' వారి పజిల్స్ అన్ని కరెక్టై మొదటి బహుమతి వస్తుందని తెలియ చేశారు వాళ్ళు. అర్నెల్ల క్రితమే కార్డుముక్క వ్రాశారు కాని ఇంతవరకు డబ్బుపంప లేదు. ఎన్ని ఉత్తరములు వ్రాసినా జవాబులేదు ఇదిగో వారుపంపిన కార్డు అంటూఒక ప్రింటెడ్ కార్డును యిచ్చాడు. దాన్ని చూస్తుంటె చందూకు వచ్చిన కార్డు గుర్తుకువచ్చి చందూ అని కేకవేశాడు వస్తున్నా అన్నాయ్ అంటూ లోపలినుండి వచ్చాడు ఏంరా! నీకు ప్రైజు మనీ వచ్చిందా? అని అడిగాను. ఇంకా రాలేదన్నయ్యా అన్నాడు తలవంచుకొని. అయితే నీ కొచ్చిన కార్డును తీసుకొని యిటు రా అన్నాను. సుబ్బయగారికి ఎదురుగా కూర్చుంటూ. చందూ యిచ్చిన కార్డును సుబ్బయ్యగారిచ్చిన కార్డును చూశాను రెండూ ఒకే కంపెనీవి ఒకే తేదీలో పోస్టుచెయ్య బడ్డాయ్. నవ్వుతూ సుబ్బయ్యగారు మీరెంత ఖర్చు చేశారు అనిఅడిగాను పదిహేనురూపాయిలు బాబు అన్నాడు. "అయితె అంతటితోసరి ఇక అనవసరంగ ఎందుకు దండుగ పాలవుతారు, "అన్నాను" ఏంటిబాబు మీరనేది? నాకేం అర్థం కావడం లేదన్నాడు సుబ్బయ్యగారు చూడండీ మేష్టారు మీరు పెద్దవారు జీవితంలో ఎన్నో అనుభవాలు నేర్చుకున్నారు మీకు చెప్పాలంటే నాకు యిదిగా నేఉంది అయిన ఈ రోజుల్లోదు వ్యాపారం మితిమీరి పోతోంది ఏదో ఒక వంకతో ప్రజలవద్దనుండి డబ్బు గుంజుతున్నారు. అందులో ఒకటి ఈ లిటరరీ పజిల్స్ సంస్థ. "మరలిట్ క్విజ్" మధ్యలో కలుగ చేసుకున్నాడు. చందు. ఇప్పటివరకైతె చెప్పలేం. ఎందుకంటె ప్రైజు వచ్చినవిజేతల ఫోటోలు అడ్రసులతో సహా ప్రచురిస్తున్నారు "చూశావా మాలిట్ క్విజ్" అన్నట్టు గర్వంగ శ్రోతలవైపు చూశాడు లిట్ క్విజ్ వారు పంపిన ప్రైజుకార్డు చేతిలో పట్టుకొని వస్తూన్న శేఖర్ ఈ కార్డుమీద చూడండి ఈ కంపెనీ రిజిస్టరు నెంబరు ఎక్కడాలేదు. రాజమండ్రీ అని మాత్రం వ్రాసి ఉంది. ఈ పాటికి బోర్డు ఎత్తేశారనుకుంటాను అందుకే నా మాకు జవాబులు వ్రాయ ది అన్నాడు సుబ్బయ్యగారు మూర్తి పూర్తిమాటలుకాకుండానే ఇంకా వినండి ఈలాంటి సంస్థలను ఎవరేమి చేయ లేరు ఇకముందు సునాయసంగ డబ్బు సంపాదించే మార్గాలను ముఖ్యంగా ఈ లాంటివి మరచి పోవాలి. జీవితం నేర్పుతున్న అనుభవ పాఠాలను మరచి పోవద్దు "అన్నాను", అయితె ఇప్పుడేం చేయమంటారు? నేనొకసారి రాజమండ్రి వెళ్ళిరానా? అడిగాడు సుబ్బయ్యగారు ''ఇంకా ఏదో పాతిక రూపాయిలు దండుగ ఎందుకు చేసుకుంటారు? మీరు వెడితే మాత్రంలాభం ఉండదు ఈ పాటికి బోర్డు ఎత్తేస్తారని చెప్పానుగా అన్నాను. చందుముఖం ముడుచుకున్నాడు. పాపం ఆటలో ఓడిపోయిన సైన్యం మాదిరిగ ఉంది వాడి మొహం. సుబ్బయ్యగారు నీరసంగా కుర్చీలో వాలిపోయారు మహా సామ్రాజ్యాన్ని కోల్పోయిన చక్రవర్తిలా ఇన్నాళ్ళ డబ్బువస్తు గన్న ఆశతో ఎదురు చూశారు ఎప్పుడైతె అది రాదని రూఢి అయిపోయిందో వారి ఆశలన్ని తేలిపోయాయి. ఆ అశోప హతులను చూస్తుంటే జాలి పడటం కన్న చేసేది ఏంలేదు అనుకొని విచార పడేవంటే మాష్టారు అని సానుభూతి పల్కాను "వస్తాను మూర్తిగారు" అంటూ నిస్పృహాగ వెళ్ళాడు సుబ్బయ్యగాడు. ఎప్పుడు జారుకున్నాడో చందు పక్కకి చూస్తే లేడు ఒక్కసారి నిట్టూర్చి లోపలికి వచ్చాను.

## జ్యోతిష విజ్ఞాన పత్రిక

మూడు మాసములకు ఒక పత్రిక వెలువడును ఇందు జ్యోతిష విషయములు ముఖ్యమైనవి. సుప్రసిద్ధ జ్యోతిష పండితులచే విపులముగా అందరకు తెలియునట్లు జాతక విమర్శలతోను సాముద్రిక, ధర్మ విషయక వ్యాసములతోను ప్రకటింప బడును. సాధారణ సాలు చందా రు ౬-00

సంపాదకుడు .

శ్రీ మధుర కృష్ణమూర్తిశాస్త్రి

గుండువారివీధి రాజమండ్రి అని వ్రాసినచో బడయగలరు.